DD9 వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, జనవరి 26, 2026

## సింగరేణి కార్మికులతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆత్మీయ సమ్మేళనం



- సింగరేణి దేశానికి గర్వకారణం రాజకీయాలకు అతీతంగా కాపాడాలి
- బొగ్గు కార్మికుల ప్రాణాలు అమూల్యం
- జీరో యాక్సిడెంట్ పాలసీ లక్ష్యం
- ఖర్చు తగ్గించి నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి పెంచాలి
- సింగరేణి ప్రైవేటీకరణ కాదు లాభాల్లో తొలి వాటా కార్మికులకే
- కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి

5 లో



# సర్కారు భూములపై అధికారిక దోపిడి

- సర్కారు భూములపై అధికారిక దోపిడి
- చట్టాన్ని అమ్ముకున్న తాసిల్దార్..
- సెటిల్మెంట్ పేరుతో లక్షల వసూళ్లు
- ఏజెన్సీ ప్రాంతంలో భూ మాఫియా రాజ్యం
- 314, 49, 138 సర్వే నెంబర్లలో భారీ స్కాం
- మౌనంగా జిల్లా యంత్రాంగం..
- అనుమానాలు పెంచుతున్న ఉదాసీనత
- ప్రజల సొమ్మే అధికారుల పెట్టుబడిగా మారిందా?
- చర్యలు లేకపోతే రోడ్డెక్కే పరిస్థితిలో బాధితులు

2 లో

పూర్తి ఏజెన్సీ ప్రాంతమైన మణుగూరులో ప్రభుత్వ భూములపై సాగుతున్న అడ్డగోలు దోపిడి ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ప్రజల ఆస్తులను కాపాడాల్సిన రెవెన్యూ వ్యవస్థే కబ్జాదారులకు అండగా మారిందన్న ఆరోపణలు ప్రజాస్వామ్యం పై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారులు వాటినే లాభసాటిగా మార్చుకున్నారన్న విమర్శలు ప్రజల్లో ఆగ్రహాన్ని రగిలిస్తున్నాయి. గతంలో మణుగూరులో పనిచేసిన ఓ తాసిల్దార్ హయాంలో ఈ భూ భాగోతం వ్యవస్థీకృతంగా సాగిందని బాధితులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూములను గుర్తించి "ఇది ప్రభుత్వ భూమి" అంటూ బోర్డులు ఏర్పాటు చేసిన అదే తాసిల్దార్, ఆ బోర్డులనే భయపెట్టే ఆయుధాలుగా మార్చుకున్నాడన్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. బోర్డులు పెట్టడం వరకు చట్టబద్ధంగా కనిపించినా, ఆ తర్వాతే అసలు అక్రమ కథ మొదలైందని బాధితులు చెబుతున్నారు.

- మణుగూరు, డీడీ9 వార్త

## పోలీసు – ప్రైవేట్ ఆపరేటర్ కుమ్మక్కు?




- ఫిర్యాదు బాధితుల నుంచి బహిరంగ వసూళ్లు
- పోలీస్ స్టేషన్ వద్ద అవినీతి బాగోతం!
- ఫిర్యాదు చెయ్యాల్సిందంటే ₹300 చెల్లించాల్సిందే?
- ప్రైవేట్ కంప్యూటర్ ఆపరేటర్‌కు పంపిస్తూ అక్రమ వసూళ్లు

8 లో

పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు ఇవ్వడానికి వచ్చే బాధితుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారన్న తీవ్రమైన ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. సంబంధిత పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులను "కంప్యూటర్‌లో టైప్ చేసిన పిటిషన్ మాత్రమే స్వీకరిస్తాం" అంటూ స్టేషన్ బయట ఉన్న ప్రైవేట్ కంప్యూటర్ ఆపరేటర్ వద్దకు పంపిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. చేతిరాతలో ఫిర్యాదు ఇవ్వాలని ప్రయత్నించినా, కొందరు పోలీస్ సిబ్బంది వాటిని స్వీకరించకుండా బయట కంప్యూటర్ ఆపరేటర్ వద్దకే వెళ్లాలని స్పష్టం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి... అక్కడ ఒక్కో పిటిషన్‌కు రూ.300 చొప్పున వసూలు చేస్తున్నారని బాధితులు వాపోతున్నారు.

వైరా, జనవరి 25 (డిడి9 వార్త)

## భద్రాద్రిలో కన్నుల పండువగా సూర్యప్రభ వాహన సేవ



- రథసప్తమి పురస్కరించుకుని తిరువీధి సేవలో రామయ్య
- పోటెత్తిన భక్తులు.. కిటకిటలాడిన ఆలయ పరిసరాలు


9 లో

## జంపన్నవాగులో పుణ్యస్నానాలపై భక్తులు అప్రమత్తంగా ఉండాలి

- మేడారం జాతర సందర్భంగా మంత్రి సీతక్క, కలెక్టర్, ఎస్పీ హెచ్చరికలు



10 లో



# సర్కారు భూములపై అధికారిక దోపిడి

- సర్కారు భూములపై అధికారిక దోపిడి
- చట్టాన్ని అమ్ముకున్న తాసిల్దార్..
- సెటిల్మెంట్ పేరుతో లక్షల వసూళ్లు
- ఏజెన్సీ ప్రాంతంలో భూ మాఫియా రాజ్యం
- **314, 49, 138** సర్వే నెంబర్లలో భారీ స్కాం
- మౌనంగా జిల్లా యంత్రాంగం..
- అనుమానాలు పెంచుతున్న ఉదాసీనత
- ప్రజల సొమ్మే అధికారుల పెట్టుబడిగా మారిందా?
- చర్యలు లేకపోతే రోడ్డెక్కే పరిస్థితిలో బాధితులు



**మణుగూరు, జనవరి 25, డీడీ9 వార్త :** పూర్తి ఏజెన్సీ ప్రాంతమైన మణుగూరులో ప్రభుత్వ భూములపై సాగుతున్న అడ్డగోలు దోపిడి ఇప్పుడు జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ప్రజల ఆస్తులను కాపాడాల్సిన రెవెన్యూ వ్యవస్థే కబ్జాదారులకు అండగా మారిందన్న ఆరోపణలు ప్రజాస్వామ్యం పై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారులు వాటినే లాభసాటిగా మార్చుకున్నారన్న విమర్శలు ప్రజల్లో ఆగ్రహాన్ని రగిలిస్తున్నాయి. గతంలో మణుగూరులో పనిచేసిన ఓ తాసిల్దార్ హయాంలో ఈ భూ భాగోతం వ్యవస్థీకృతంగా సాగిందని బాధితులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూములను గుర్తించి "ఇది ప్రభుత్వ భూమి" అంటూ బోర్డులు ఏర్పాటు చేసిన అదే తాసిల్దార్, ఆ బోర్డులనే భయపెట్టే ఆయుధాలుగా మార్చుకున్నాడన్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. బోర్డులు పెట్టడం వరకు చట్టబద్ధంగా కనిపించినా, ఆ తర్వాతే అసలు అక్రమ కథ మొదలైందని బాధితులు చెబుతున్నారు. గతంలో చట్టబద్ధంగా భూములు కొనుగోలు చేసిన వారు బోర్డులు చూసి భయంతో తాసిల్దార్ ను ఆశ్రయించగా, అక్కడే "సెటిల్మెంట్" పేరుతో బేరసారాలు జరిగాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బోర్డులు తొలగించాలంటే లక్షల్లో డబ్బులు ఇవ్వాల్సిందేనన్న పరిస్థితి ఏర్పడిందని బాధితులు వాపోతున్నారు. ప్రభుత్వానికి వెళ్లాల్సిన డబ్బు, అధికారుల జేబుల్లోకి మళ్లిందన్న ఆరోపణలు ఈ భూ దోపిడీ తీవ్రతను స్పష్టం చేస్తున్నాయి. ప్రత్యేకించి 314, 49, 138 సర్వే నెంబర్లలో ఉన్న భారీ విస్తీర్ణంలోని భూములపై అడ్డగోలు కబ్జాలు, అక్రమ లావాదేవీలు జరిగాయని బాధితులు స్పష్టంగా ఆరోపిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో భూ క్రయవిక్రయాలపై కఠిన నిబంధనలు ఉన్నప్పటికీ, అవన్నీ కాగితాలకే పరిమితమయ్యాయని విమర్శలు వినిపిస్తున్నాయి. కోట్ల విలువైన భూములు కొద్దిమంది చేతుల్లోకి వెళ్లిపోయాయని సమాచారం. ఇంత పెద్ద స్థాయిలో భూ దోపిడీ జరుగుతున్నా జిల్లా కలెక్టర్ గాని, స్థానిక ఎమ్మెల్యే గాని స్పందించకపోవడం పట్ల ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు, ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైన అధికారులు ఈ వ్యవహారంపై మౌనం పాటించడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఈ భూ భాగోతం జిల్లా వ్యాప్తంగా తెలిసినప్పటికీ, అధికారికంగా మాత్రం ఎవరికీ కనిపించకపోవడం వెనుక ఏ శక్తులు పనిచేస్తున్నాయన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మణుగూరు నుంచి జిల్లా కేంద్రం వరకు పెద్ద మొత్తంలో అవినీతి ముడుపులు అందాయన్న ప్రచారం ప్రజల్లో జోరుగా సాగుతోంది. ఇది వదంతా కాదని, వాస్తవమేనని బాధితులు వాదిస్తున్నారు. 'యథా రాజా తథా ప్రజా' అన్న చందంగా అధికారులు వ్యవహరిస్తూ, ప్రజలు కష్టపడి దాచుకున్న సొమ్మును అవినీతి పెట్టుబడిగా మార్చుకున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇలాంటి అధికారులు బదిలీల పేరుతో పక్క జిల్లాలకు వెళ్లి, అక్కడ కూడా అదే పంతా అవలంబిస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి, స్వతంత్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోకపోతే, బాధితులు రోడ్లెక్కడం తప్ప మరో మార్గం లేదని హెచ్చరిస్తున్నారు. ఇది హెచ్చరిక కాదు, రాబోయే ప్రజా ఆగ్రహానికి స్పష్టమైన సంకేతమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.





# నా తెలంగాణ రైతంగం దేశంలోనే నెంబర్ వన్ గా ఉండాలి: మంత్రి తుమ్మల

**అశ్వరావుపేట: జనవరి 25( డిడి 9 వార్త)**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు కిచ్చె బోనస్ తో వ్యవసాయ మంత్రి తుమ్మల చొరవతో ఓ వైపు వరి మరోవైపు ఆయిల్ పామ్ లో... దూసుకెళ్తున్న తెలంగాణ రైతు

వరి వేస్తే ఉరే అంటివి కేసీయార్..! చూడు, నేడు వరిలో కొత్త రికార్డులు..!!

క్రెడిట్ చోరీకై బిఆరెస్ విఫలయత్నం

వరి వేస్తే ఉరి వేసుకున్నట్టే అని వరి సాగును గణనీయంగా డిస్కరేజ్ చేసిన బీఆర్ఎస్ క్యాంపు___ఇప్పుడు వరి ఉత్పత్తిలో తెలంగాణ ఘనంగా దూసుకుపోయి, కొత్త రికార్డులు క్రియేట్ చేస్తుండటంతో___ ఇదంతా మా ఘనతే అని భుజాలు చరుచుకుంటోంది___

వరి వద్దన్నవాడు, ఆ రికార్డు వరి క్రెడిట్ ఎలా తీసుకుంటాడు..? ప్రతి

విషయంలోనూ కేసీయార్ బ్యాచ్ అంతే___ నో, నో, కేసీయార్ వరి ఎప్పుడు వద్దన్నాడు..? అంతా అబద్ధం అంటారేమో___ ఈ దిగువ క్లిప్ ఓసారి చూడండి___వరి విత్తనాలు

కేసీఆర్ రైతుకిచ్చిన ఒక లక్ష రుణమాఫీ సైతం ఐదేళ్లు పాటు రైతులు కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూసేలా చేసి ఎన్నికల ముందు అరకొరగా చేయడం ఒకవైపు...

కాంగ్రెస్ మాత్రం హామీనిచ్చిన మొదటి ఏడాదే రెండు లక్షలు ఏకకాలంలో (సుమారు 19.వేల కోట్లు) రుణమాఫీ చేయడం మరోవైపు ....

**రెండింటి మధ్య నిఖార్సయిన కొలబద్ద.**

ఎందుకు ఇలా డిస్కరేజ్ చేశాడు..? కేంద్రం ధాన్యం ఎక్కువగా కొనడం లేదని___! కానీ కేంద్రం కొనుగోళ్ల మీద ఆధారపడకుండా___ స్వీయవాడకం (self consumption) అనే ఆలోచన చేతకాలేదు కేసీయార్‌కు ఆనాడు___

ఎఫ్‌సీఐ గోదాములన్నీ మత్తడి దూకుతూ___ ఆహార నిల్వలు పరిమితి దాటిపోయి___ ఎగుమతులూ లేక___ ఇక బాయిల్డ్ రైస్ ఏమాత్రం కొనే చాన్స్ లేక కేంద్రం కొనుగోళ్లు సేకరణ తగ్గించింది___ అది అనివార్యత___ కొని సముద్రంలో పారపోయలేదు కదా___

ఇప్పుడు మాత్రం రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పూర్తి దన్నుగా నిలుస్తోంది.

ఓ కేంద్ర మంత్రి మనల్ని నూకలు తిని బతకమంటున్నాడు అని అప్పట్లో బదనాం క్యాంపెయిన్ కూడా నడిపింది కేసీయార్ ప్రభుత్వం కొన్నాళ్లు___



కేసీయార్ మరిచిపోయిన సత్యం ఏమిటంటే..? వ్యవసాయం, అందులోనూ తిండిగింజలు, మరీ ముఖ్యంగా వరి సాగు అనేది రైతు జీవనవిధానంలో ఓ భాగం___ వద్దంటే ఊరుకోడు___ అందుకే రేవంత్ రెడ్డి బోనస్ ఇస్తానని చెప్పి రైతుల్ని సన్నాల వైపు మరల్చాడు___ సాగు పెరిగింది___ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అధునాతన పరికరాలు పంపిణీ తో విద్య, వైద్యం ,వ్యవసాయం ప్రాతినిధ్యాలుగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

అదే ధాన్యాన్ని మిల్లింగ్ చేయించి, పేదలు కూడా సన్నబియ్యం తినే అవకాశం కల్పించాడు___ దీంతో వరిని అడ్డుకోవాల్సిన పనీ లేదు, కేంద్రం మీద పడి రాజకీయంగా ఏడవాల్సిన పనీ లేదు___ పైగా పేదలకు రుచికరమైన సన్నన్నం..!!

కానీ కేటీయార్ ఏమంటున్నాడు..? (ఆయన ట్వీట్ తెలుగు అనువాదం ఇదీ___)వరి విత్తనాలు నీటి కొరతతో, కరువుతో వ్యవసాయ సంక్షోభం సర్వసాధారణంగా ఉన్న దుస్థితి నుండి - కేవలం పదేళ్లలోపే భారతదేశంలోనే అతిపెద్ద వరి ఉత్పత్తి చేసే రాష్ట్రంగా అవతరించింది తెలంగాణ___ అంటే ఇదే అసలైన కేసీయార్ నాయకత్వం -అంటున్న కేటీఆర్

**వ్యవసాయ పరికరాలు**

వద్దూ, వద్దూ, వరి వేయొద్దూ అని నినదించిన రోజుల్ని మరిచిపోయినట్టున్నాడు... రైతు బంధు నిజమైన రైతులైన కౌలు రైతులకివ్వలేదు, కాళేశ్వరంతో అదనపు ఆయకట్టూ రాలేదు, ఉచిత విద్యుత్తు వైఎస్ పుణ్యం, రైతు బీమాతో ఉత్పత్తి పెరగదు, పంటల బీమా మీద దృష్టి పెట్టలేదు, మరి ఈ క్రెడిట్ చోరీ దేనికి..?! ఇది కేవలం తెలంగాణ రైతాంగం కాలరెగరేయాల్సిన రికార్డు, ప్రభుత్వం మరియు రైతులతో కలగలిసి సొంత రిస్క్, సొంత శ్రమ, సొంత ఖర్చు, సొంత పెట్టుబడి, సొంత రికార్డు.

# పెట్రోల్ బంకుల్లో సౌకర్యాలు కరువు... వాహనాదరులు అవస్థలు

**జనగాం: జనవరి 25 (డిడి9 వార్త)**




జనగాం జిల్లా కేంద్రంలోని పలు పెట్రోల్ బంకుల్లో వినియోగదారులకు కల్పించాల్సిన మౌలిక సదుపాయాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. పెట్రోల్, డీజిల్ కొనుగోలు కోసం వచ్చే వాహనదారులకు తప్పనిసరిగా అందించాల్సిన గాలి నింపే యంత్రాలు, తాగునీరు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు చాలా చోట్ల అందుబాటులో లేకపోవడం గమనార్హం. ప్రత్యేకంగా ఎయిర్ ఫిల్లింగ్ యూనిట్లు పనిచేయకపోవడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్నిచోట్ల యంత్రాలు ఉన్నప్పటికీ అవి పనిచేయకపోవడం లేదా నిర్వహణ లేకుండా ఉండటం వల్ల ప్రయోజనం లేకుండా మారాయి. నిబంధనల ప్రకారం ఈ సదుపాయాలు ఉచితంగా అందించాల్సి ఉన్నప్పటికీ, కొన్ని బంకుల్లో అదనపు డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

దూర ప్రయాణాలు చేసే ప్రయాణికులు, ద్విచక్ర వాహనదారులు ఈ సమస్యతో ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారు. అధికారులు తనిఖీలు చేయకపోవడం వల్లే బంకుల యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి పెట్రోల్ బంకుల్లో మౌలిక సదుపాయాల అమలుపై కఠిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.



# రామగుండం రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్ల సందర్శన

**డిడి9వార్త / రామగుండం జనవరి 26:**

ఈరోజు స్థానిక గోదావరినదీ తీరంలో ఎంతో గొప్పగా సుందరీకరిస్తున్న సమ్మక్క సారలమ్మ గద్దెలను రిక్రియేషన్ క్లబ్ సభ్యులు సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ.... సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లు, సౌకర్యాలు బాగున్నాయి. సమ్మక్క గద్దెలు, ఇతర నిర్మాణాలు వేగవంతంగా పర్మినెంట్ గా చాలా అభివృద్ధి చేసారు అని కొనియాడుతూ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కి రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. 4రోజుల పాటు జరిగే జాతరలో రామగుండం రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ సభ్యులు కంది వెంకట్ రామ్ రెడ్డి, కొల్లూరి శ్రీనివాస్ సహకారంతో ఉచిత పులిహోర ప్రసాదం పంపిణీ చేయనున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బల్మూరి అమరేందర్ రావు, తూముల అశోక్ రావు,కంది వెంకట్ రామ్ రెడ్డి, బోలుగం సురేష్ గౌడ్,హై కింగ్ కొల్లూరి శ్రీనివాస్, తూముల రాజేశ్వర్ రావు, తానిపర్తి గోపాల్ రావు, ఈద జగన్ మోహన్ రెడ్డి, పిఎస్ అమరేందర్, చెలకలపెల్లి తిరుపతి, గుంటుపల్లి నాగేశ్వర్ రావు,కొమురవెల్లి సుధాకర్, జి. చిన్నారెడ్డి,అంబటి సంతోష్ రావు, వొళ్ళాల సురేష్,పల్లెర్ల సంతోష్ కుమార్,పోకల ఆంజనేయులు, ఏలేశ్వరం చంద్ర మౌళి,తీగుంట్ల నంబయ్య, తూముల సంతోష్ రావు.తదితరులు పాల్గొన్నారు.


# ద్విచక్ర వాహనాల దొంగల అరెస్ట్ చేసిన పోలీస్

- రూ.50 లక్షల విలువైన బైకుల స్వాధీనం
- పత్రిక సమావేశంలో మాట్లాడుతూ మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డి




**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(జనవరి25)...**

సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తున్న నిందితులను మేడ్చల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మేడ్చల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డి మాట్లాడుతూ. మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బైకు చోరీలు అధికంగా నమోదవడంతో ప్రత్యేక దృష్టి సారించామన్నారు.ఈ క్రమంలో ఇద్దరు నిందితులను అరెస్టు చేశామన్నారు. వీరు మొత్తం 18 బైకు చోరీలు చేసినట్లు విచారణలో ఒప్పుకున్నారని తెలిపారు. మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 15,దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2, పేట్ ,బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు నమోదయిందన్నారు. బీఎన్ఎస్ సెక్షన్ 303(2) కింద నమోదు చేశామన్నారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేయగా, మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని తెలిపారు. అరెస్టైన నిందితుల నుంచి సుమారు రూ.50 లక్షల విలువైన వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. 12 రాయల్ ఎన్‌ఫీల్డ్ బైకులు, 5 పల్సర్ బైకులు, ఒక ఎఫ్‌జెడ్ వాహనం,ఒక వెండి కుంకుమ భరణి,ఒక వైర్ కట్టర్,ఒక మాస్క్, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు.పరారీలో ఉన్న నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారన్నారు.ప్రజలు తమ వాహనాలను సురక్షిత ప్రదేశాల్లో పార్క్ చేసుకోవాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.ఈ కేసు చేదనలో చకచక్యంగా వ్యవహరించిన మేడ్చల్ఎస్‌హెచ్ఓ సత్యనారాయణ, మేడ్చల్ డిఐ కిరణ్ కుమార్, మేడ్చల్ ఎస్ఐ నవీన్ ను అభినందించారు....



## ఇనుప కడీలతో భారతదేశ చిత్రపటం కళాకారుడి ప్రతిభకు

- **బిజెపి నాయకుడు పవన్ కుమార్ రెడ్డి ప్రశంసలు**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(జనవరి25)...**
కేశంపేట మండలం పరిధిలోని ఆదివారం ఎంపీడీవో కార్యాలయం లేమామిడి గ్రామానికి చెందిన సంపంగి ఆంజనేయులు ఇనుప కడిలతో భారతదేశ చిత్రపటాన్ని అద్భుతంగ రూపొందించారు.ఈ సందర్భంగా ఆంజనేయులు కలను గుర్తించి పవన్ కుమార్ రెడ్డి మండల కేంద్రంలోని అతనికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..తన సృజనాత్మక ప్రతిభతో అందరి దృష్టిని ఆకర్షించారని అన్నారు.అత్యంతనైపుణ్యంతో,శ్రమతో తయారుచేసిన ఈ కళాఖండాన్ని పవన్ కుమార్ రెడ్డి వీక్షించి ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ.భారతదేశ చిత్రపటం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఇంకా విదర చిత్రపటాలు తయారు ఇంకా మరిన్ని చిత్రపటాలను చేసినట్లుగా తెలిపారు.ప్రభుత్వం ముందుకొచ్చి ప్రభుత్వ మ్యూజియంలోఇవ్వాలనుకుంటున్నాను.ఈకార్యక్రమంలోదశరథం,శివకుమార్,యాదయ్య,గౌస్ తదితరులు పాల్గొన్నారు...





## మేడారం పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్న... మంత్రి సీతక్క

- **చిలకలగుట్ట, ట్రైబల్ మ్యూజియం సందర్శన – భక్తులకు లోటుపాట్లు లేకుండా చర్యలు.**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
శ్రీ సమ్మక్క-సారలమ్మ మహాజాతర సమీపిస్తున్న నేపథ్యంలో మేడారంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల ఏర్పాట్లను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారు.

జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తయ్యేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి తెలిపారు.

ఈ నేపథ్యంలో ఆదివారం మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ *దివాకర టి.ఎస్., ఎస్ పి సుధీర్ రామ్ నాథ్ కేకన్*లతో కలిసి మేడారం పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు.

ఇందులో భాగంగా చిలకలగుట్ట ప్రాంతాన్ని సందర్శించి అక్కడ భక్తుల రాకపోకలు, భద్రతా ఏర్పాట్లు, మౌలిక సదుపాయాల పరిస్థితిని పరిశీలించారు.

అనంతరం ట్రైబల్ మ్యూజియాన్ని సందర్శించి, అక్కడ చేపడుతున్న పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మద్యం సేవించి జంపన్న వాగులోకి వెళ్లవద్దని భక్తులను సూచించారు. అలాగే మేడారం చేరుకున్న వెంటనే జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించి, అనంతరం అమ్మవార్ల దర్శనం చేసుకుని వంటావార్పు నిర్వహించుకోవాలని తెలిపారు. రద్దీ ఎక్కువగా ఉండే సమయాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

అలాగే జాతర సమయంలో చిన్నపిల్లలు, వృద్ధులను ఒంటరిగా ఎక్కడికీ వదిలివేయకూడదని మంత్రి స్పష్టం చేశారు. కుటుంబ సభ్యులు అందరూ కలిసే ఉండాలని, ఎవరికైనా దారి తప్పితే వెంటనే సమీపంలోని పోలీసు సిబ్బందిని లేదా అధికారులను సంప్రదించాలని సూచించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ, జాతరకు వచ్చే లక్షలాది మంది భక్తులకు తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, దర్శన సౌకర్యాలు వంటి అంశాల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా భక్తుల భద్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ తల్లి జాతర ఆహ్వాన పత్రిక విడుదల చేసిన అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ

**అశ్వరావుపేట: జనవరి 25( డిడి 9వార్త)**
అశ్వరావుపేట రూరల్ నారాయణపురం గ్రామంలో కొలువైన శ్రీ శ్రీ కట్ట మైసమ్మ తల్లి 15వ వార్షిక జాతర మహోత్సవం ఆహ్వాన పత్రికను ఆదివారం ఎమ్మెల్యే స్వగృహమైన గండుగులపల్లి లో ఎమ్మెల్యేకు అందజేశారు . అనంతరం ఎమ్మెల్యే ఆదినారాయణ జాతర పోస్టర్ ను ఆవిష్కరించారు. 04/02/2026 బుధవారం నుండి 08/02/26 ఆదివారం వరకు జరగబోయే తిరునాళ్ల మహోత్సవానికి ఎమ్మెల్యే దంపతులను సాదరంగా ఆహ్వానించడం జరిగింది. ఎమ్మెల్యేతో అలా కాసేపు ముచ్చటించారు అంగరంగ వైభవంగా విద్యుత్ దీపాలతో అలంకరణలు, మరియు సాంస్కృతిక కార్యక్రమాలు గురించి ఆలయ కమిటీ వారు వివరించారు. ఎమ్మెల్యే గారు గతంలో జరిగిన తిరునాళ్ళ గురించి మననం చేసుకున్నారు . ఎమ్మెల్యే గారు జాతరలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించరాదని సంతోషంగా స్నేహపూర్వకంగా వేడుకలు జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుమారి, ఆంధ్రయ్య , ఉప సర్పంచ్ ఆకుల శ్రీను, వార్డు సభ్యులు, మడకం. ఆంధ్రయ్య, ఆలయ కమిటీ సభ్యులు చిన్నంశెట్టి వెంకట నరసింహం, నులకని శ్రీనివాస్, పసుపులేటి నరేష్ పాల్గొన్నారు .

## ఎన్ సి పి,మరియు యూ టీ పి ఏం, కలిసి తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ

**డిడి9వార్త / రామగుండం జనవరి 26:**
నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ 'మేకల శ్రీధర్ యాదవ్" ఆధ్వర్యంలో ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూవ్మెంట్ (యూ టీ పి ఏం ) వ్యవస్థాపక అధ్యక్షులు మేకల చంద్రశేఖర్ యాదవ్ రాబోయే మున్సిపల్ ఎన్నికలలో కలిసి 5 ఉమ్మడి జిల్లాలు కరీంనగర్, నిజామాబాదు, వరంగల్, ఖమ్మం మరియు ఆదిలాబాద్ జిల్లాలలో పని చేయుటకు పొత్తుకు తీర్మానం చేసుకోవడం జరిగినది. కావున (ఎన్ సి పి ) నాయకులు మరియు కార్యకర్తలు యూ టీ పి ఏం,నాయకులు మరియు కార్యకర్తలు అందరూ కలిసి మెలిసి ఎన్నికలలో( ఎన్ సి పి ) అభ్యర్థులను మరియు( యూ టీ పి ఏం ) నుండి పోటీ చేసిన అభ్యర్థులను గెలిపించుటకు సహకరించుకోవాలని తీర్మానించడం జరిగింది. ఎన్ సి పి,పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ ఎన్ సి పి,యొక్క గుర్తు గడియారం పై పోటీ చేసి అభ్యర్థులను గెలిపించుకుని ఎన్ సి పి,జెండా ఎగురావేస్తమామని ధీమా వ్యక్తం చేసారు. యూ టీ పి ఏం,అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్,మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో ఎన్ సి పి,మరియు యూ టీ పి ఏం,సత్తా చాటుతుందని కార్యాచరణ త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో నాయకులు కుమార్ నాయక్, గాలి రమేష్ యాదవ్, కేంసారం సమ్మన్న, పోతిరెడ్డి నాగకృష్ణ, జంగ కొమురయ్య, గడ్డి ఐలయ్య, భాస్కర్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.




## ఫిబ్రవరి 12 జాతీయ సమ్మెను విజయవంతం చేయాలి – CITU పిలుపు

**మంథని, జనవరి 24 (డిడి 9 వార్త)**
కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న నిర్వహించనున్న జాతీయ సమ్మెను విజయవంతం చేయాలని కార్మికవర్గానికి CITU పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (CITU) ఆధ్వర్యంలో RG3 పర్సనల్ మేనేజర్ సుదర్శన్‌కు సమ్మె నోటీస్ అందజేశారు. నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను పునరుద్ధరించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని, కోల్ ఇండియా, సింగరేణిలోని బొగ్గు బ్లాక్‌లను ప్రైవేట్ సంస్థలకు అప్పగించకూడదని డిమాండ్ చేశారు. కమర్షియల్ మైనింగ్‌ను రద్దు చేయాలని, కార్మికులకు 2017 నుంచి గ్రాడ్యుటీ




రూ.25 లక్షలు చెల్లించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ వేతనాలు అమలు చేయాలని, 12వ వేతన కమిటీని నియమించాలని కోరారు.

ఫిబ్రవరి 12, 2026న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెకు అన్ని సంఘాలు, ఫెడరేషన్లు, అసోసియేషన్లు, రాజకీయ పార్టీలు మద్దతు తెలుపుతున్నాయని తెలిపారు. మోదీ ప్రభుత్వ వినాశకర విధానాలను తిప్పికొట్టేందుకు సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో RG3 కార్యదర్శి దొమ్మటి కొమురయ్యతో పాటు నాయకులు ఎం. వెంకటేశ్వర్లు, ఈ. కుమార్, అహ్మద్ పాషా, కాతం రాజేష్, పి. విజేందర్ రెడ్డి, కె. వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆత్మీయ సమ్మేళనం






- **సింగరేణి దేశానికి గర్వకారణం రాజకీయాలకు అతీతంగా కాపాడాలి**
- **బొగ్గు కార్మికుల ప్రాణాలు అమూల్యం**
- **జీరో యాక్సిడెంట్ పాలసీ లక్ష్యం**
- **ఖర్చు తగ్గించి నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి పెంచాలి**
- **సింగరేణి ప్రైవేటీకరణ కాదు లాభాల్లో తొలి వాటా కార్మికులకే**
- **కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, డిడి9 వార్త**

కొత్తగూడెం పరిధిలోని 74 ఏళ్ల చరిత్ర గల పీవీకే 5 అండర్‌గ్రౌండ్ మైన్ ఆవరణలో బొగ్గుగని కార్మికులతో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ తెలంగాణ రాష్ట్రానికే కాకుండా దేశానికి గర్వకారణమని అన్నారు.

తెలంగాణ ఆడబిడ్డలు అండర్‌గ్రౌండ్ గనుల్లో పనిచేస్తుండటం అభినందనీయమని, వారి ధైర్యసాహసాలకు కేంద్ర ప్రభుత్వం తరపున అభినందనలు తెలిపారు. 136 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ లక్షలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకంగా నిలుస్తోందని పేర్కొన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈ గనిలోకి వచ్చిన సందర్భాలను గుర్తు చేసుకుంటూ, ఇవాళ అదే శాఖకు కేంద్ర మంత్రిగా రావడం తనకు గర్వకారణమని అన్నారు. దేశంలో ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌లో 74 శాతం బొగ్గు ద్వారానే ఉత్పత్తి అవుతోందని, మారుమూల గ్రామాల్లో వెలుగులు వెలిగేందుకు బొగ్గు కార్మికుల శ్రమే కారణమని స్పష్టం చేశారు. గతంలో బొగ్గు వెలికితీత అత్యంత ప్రమాద కరమైందని, అప్పటికీ కార్మికులు ప్రాణాలను లెక్కచేయకుండా పని చేశారని గుర్తుచేశారు. ప్రస్తుతం సాంకేతికత, భద్రతా ప్రమాణాలు మెరుగు పడ్డాయని తెలిపారు.

ప్రతి కార్మికుడి ప్రాణం తమకు అమూల్యమని పేర్కొంటూ జీరో యాక్సిడెంట్ మైన్ పాలసీ లక్ష్యంగా ముందుకు సాగాలని కోల్ కంపెనీలకు సూచించినట్లు తెలిపారు. ప్రమాదవశాత్తూ కార్మికులకు ఏదైనా జరిగితే వారి కుటుంబాలకు భరోసా కల్పించాల్సిన బాధ్యత కంపెనీలదేనని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా 4 లక్షల మంది బొగ్గు గని కార్మికులకు కోటి రూపాయల ఇన్సూరెన్స్ పథకం అమల్లోకి తీసుకొచ్చినట్లు వెల్లడించారు. సింగరేణిలోని 40 నుంచి 50 వేల మంది కార్మికులు మాత్రమే కాకుండా, అనుబంధ పరిశ్రమల్లో పనిచేస్తున్న అనేక కుటుంబాలకు ఈ సంస్థ ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తోందన్నారు. అయితే సింగరేణి పరిస్థితి ఆశించినంత బలంగా లేదని, అందుకే సంస్థను రాజకీయాలకు అతీతంగా కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సంస్థ బాగుంటేనే కార్మికులు, వారి కుటుంబాలు బాగుంటాయని వ్యాఖ్యానించారు. ఇతర బొగ్గు ఉత్పత్తి సంస్థలతో పోలిస్తే సింగరేణిలో ఉత్పత్తి ఖర్చు ఎక్కువగా ఉందని, దీనిపై అధికారులకు కూడా స్పష్టం చేసినట్లు తెలిపారు. ఖర్చులను తగ్గించుకుంటూ ఉత్పత్తిని పెంచాలని, అందులోనూ నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి జరగాలని సూచించారు. తాను, ముఖ్యమంత్రి, సీఎండీ నుంచి సామాన్య కార్మికుడి వరకు అందరం సింగరేణి కుటుంబ సభ్యులమేనని అన్నారు.

మార్కెట్‌లో పెరుగుతున్న పోటీతత్వాన్ని ఎదుర్కొనేలా సంస్థ ముందుకు సాగాలని, ఇతర దేశాల నుంచి బొగ్గు దిగుమతులపై ఆధారపడే పరిస్థితి నుంచి బయటపడాలని పిలుపునిచ్చారు. భారత్ నుంచి బొగ్గు ఎగుమతి జరగాలన్నదే ప్రధాని నరేంద్ర మోదీ ఆలోచన అని తెలిపారు. ఇందుకు బొగ్గు నాణ్యత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. కోల్ గ్యాసిఫికేషన్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని చెప్పారు. కార్మిక సంఘాల మధ్య పోటీ సహజమని, కానీ సంస్థ భవిష్యత్తు విషయంలో మాత్రం అందరూ ఐక్యంగా పనిచేయాలని సూచించారు. సింగరేణి ప్రైవేటీకరణపై జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని ఖండిస్తూ, ఇది కార్మికుల సంస్థేనని, లాభాల్లో తొలి వాటా కార్మికులకే అందాలన్నదే కేంద్ర ప్రభుత్వ దృక్పథమని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.

# వైరా లో ఘనంగా కల్వ సుజాత జన్మదిన వేడుకలు

- **అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్**

**వైరా, జనవరి 25(డిడి 9 వార్త ):**

మండల కేంద్రంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత పుట్టినరోజు వేడుకలను జిల్లా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఖమ్మం జిల్లా ఇంచార్జ్ గ్రంధి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా ఆదివారం నిర్వహించారు. అనంతరం వైరాలోని ఆర్టీసీ బస్టాండ్ నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు శ్రీ మాలోతు రాందాస్ నాయక్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కల్వ సుజాత నిండా నూరేళ్లు నిండు జీవితాన్ని గడిపి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈరోజు అన్నదాన కార్యక్రమం చేపట్టటం మంచి కార్యక్రమం అని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం కల్వ సుజాత పుట్టినరోజు సందర్భంగా 10 కేజీల కేక్ కట్ చేసి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు, కొణిజర్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే నారాయణ, మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు, మిట్టపల్లి నాగి, మిట్టపల్లి శ్రీనివాసరావు, వాసవి క్లబ్ వైభవం వైరా అధ్యక్షులు జివివి రవికుమార్, సెక్రటరీ జి చరణ్ కుమార్, ట్రెజరర్ బండారు కృష్ణారావు, జిల్లా అధికారి రాయల నాగేశ్వరరావు, జిల్లా బాధ్యులు తాటికొండ రాము, ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ కమిటీ చైర్మన్ కోటేశ్వరరావు, మైలవరపు శ్రీనివాసరావు, అనుమోలు భాస్కరరావు, అనుమోలు ప్రభాకర్ రావు, అనుమోలు శ్రీనివాసరావు, గుండెల శరన్, చలపతి, ఆత్మకూరు శేషగిరిరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.







# యాదవ సర్పంచులకు ఆత్మీయ సన్మానం

**మంథని, జనవరి 25 (డిడి 9 వార్త)**

అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో, యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్కే గార్డెన్ (కూనారం రోడ్డు)లో యాదవ సర్పంచులు, ఉపసర్పంచులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రామగిరి మండలం యాదవ సంఘం అధ్యక్షుడు గిరవేన రాములు సమక్షంలో నాగేపల్లి గ్రామ సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధి కోసం చేస్తున్న సేవలను ఈ సందర్భంగా నాయకులు ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో యాదవ మహాసభ జిల్లా నాయకులు, ట్రస్ట్ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, యాదవ సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఆర్జీ–3 ఏరియాలో అక్రమ ఓబి రవాణాపై ప్రజా భద్రతా ఆందోళన

**మంథని, జనవరి 25 (డిడి 9 వార్త)**

సింగరేణి కోలియరీస్ కంపెనీ లిమిటెడ్ ఆర్జీ-3 ఏరియాలో ఓసిపి-1 నుంచి ఏఎల్పి రోడ్డు మీదుగా పన్నూరు సెంటర్ వరకు ఓబి మట్టిని అక్రమంగా, అధిక లోడుతో భారీ వాహనాల్లో రవాణా చేస్తున్నారని కార్మికులు, స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారిపై రోజూ 24 గంటల పాటు భారీ వాహనాలు ఇష్టారాజ్యంగా తిరుగుతుండటంతో రోడ్డు పూర్తిగా ధ్వంసమవుతోందని, లక్షల రూపాయల ప్రజాధనం నష్టం జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. భారీ వాహనాలు అధిక లోడుతో వెళ్లడం వల్ల ప్రమాదాల ముప్పు పెరిగిందని, వాటర్ క్యూరింగ్ లేకపోవడంతో దుమ్ము తీవ్రంగా లేస్తోందని, దుమ్ము షాపులు, నివాస గృహాల్లోకి చేరి ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారుతోందని తెలిపారు. డ్యూటీ సమయాల్లో కార్మికులు రహదారి దాటేందుకు కూడా భయపడాల్సిన పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. ఈ పరిస్థితి వల్ల సింగరేణి కార్మికులతో పాటు జీఎం కార్యాలయ సిబ్బంది కూడా భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. ప్రజా భద్రతను కాపాడాల్సిన అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. అక్రమ ఓబి రవాణాను చట్టప్రకారం మాత్రమే నిర్వహించాలని, అధిక లోడును పూర్తిగా నిషేధించాలని, రహదారిపై నిత్యం వాటర్ స్ప్రింక్లింగ్ చేయాలని, డ్యూటీ సమయాల్లో భారీ వాహనాల రాకపోకలను నియంత్రించాలని, తక్షణ భద్రతా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై స్పందన లేకపోతే సింగరేణి సి అండ్ ఎండీ, డైరెక్టర్ (పా), విజిలెన్స్ విభాగానికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. సమస్య పరిష్కారం కాకపోతే కేంద్ర బొగ్గు గని శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీటీసీ, పురం బీజేపీ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్, దొంతుల సురేష్, గుండ శంకరయ్య, బీఎంఎస్ నాయకుడు ఎండి జానీ, గుండ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



## డివిజన్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల కార్యవర్గ సమావేశం

**మంథని జనవరి 25(డిడి 9 వార్త):**

మంథని డివిజన్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఆదివారం ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల వీరేశం, వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రస్తుత రాష్ట్ర సెక్రటరీ మాతాంగి శ్రీనివాస్ ఆదేశాల మేరకు మంథని డివిజన్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పెద్దపల్లి రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా రీజినల్ ప్రధాన కార్యదర్శి రాజయ్య హాజరై ప్రసంగించారు. కార్మికుల సమస్యలు, పలు అంశాలపై చర్చించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మంథని డి ఈ ప్రభాకర్, డివిజన్ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## ఐద్వా మహాసభలకు తరలిన మహిళలు

- **మహిళల పట్ల పాలకుల చిన్న చూపు- ఐద్వా నేత ఉమావతి**

**డిడి9 వార్త జనవరి25 ఖమ్మం బ్యూరో(కారేపల్లి):**

ఐద్వా జాతీయ మహాసభలు ఆదివారం నుండి హైదరాబాదులో ప్రారంభమయ్యాయి మహాసభ ప్రారంభం సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభకు కారేపల్లి మండలం నుండి మహిళలు బస్సులలో తరలి వెళ్లారు. ఐద్వా వైరా డివిజన్ అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి, మండల అధ్యక్షురాలు సురబాక ధనమ్మ ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన మహిళలు ఐద్వా చీరలు ధరించి మహాసభకు బస్సు లో వెళ్లారు. ఈ సందర్భంగా ఐద్వానేత కొండబోయిన ఉమావతి మాట్లాడుతూ మహిళా సమస్యలపై హైదరాబాదులో జరుగుతున్న ఐద్వా జాతీయ మహాసభలలో చర్చించి పోరాట ప్రణాళికను తయారు చేయడం జరుగుతుందన్నారు. కేంద్రంలోని బిజెపి పాలకులు మహిళలను చిన్న చూపు చూస్తూ స్థాయి మరిచి మాట్లాడుతున్నారన్నారు . మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు కేంద్రంలోని పాలకులే కారణమనివిమర్శించారు. సంఘటితంగా మహిళలు పోరాటం ద్వారానే హక్కులు సాధించుకుందామని అన్నారు ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు వరలక్ష్మి, వీరమ్మ, వజ్జా లక్ష్మి, లలిత, సరోజిని తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లోకి వలసల జోరు

- **హస్తం తీర్థం పుచ్చుకుంటున్న విపక్ష నేతలు.**
- **కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం.**

**డిడి9వార్త / రామగుండం జనవరి 26:**

పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి మరియు పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు చేస్తున్న ప్రజా సేవకు ఆకర్షితులై పెద్దపల్లి మున్సిపల్ లోని 31వ వార్డుకి చెందిన మంథని నర్సింగ్, 20వ వార్డుకు చెందిన బండి అనిల్ మరియు వారి వార్డులకు సంబంధించిన మంథని వెంకటేశ్వర్లు, సోహెల్, భరత్, మహేష్, సంతోష్, మహేందర్, శ్రీనివాస్, సృజన్, విజయ్, ప్రశాంత్ గౌడ్, శ్రీను, ప్రశాంత్ యాదవ్, అడప సంతోష్, బిట్టు, సంజీవ్, రాకేష్, మర్రిపెల్లి మహేందర్, గణేష్, వివేక్, వృద్వి, ప్రవీణ్ సింగ్, అరుణ్ మరియు మహేందర్, గాండ్ల సతీష్, లక్ష్మణ్, కల్పన,జ్యోతి, వసంత, అను,రమేష్, అశోక్, గౌస్, ఓదమ్మ, లక్ష్మి, శ్రవణ్, గట్టయ్య,లక్ష్మి, రమాదేవి, రాహుల్, అనూష, ప్రమీల, రాజయ్య, తిరుపతి, స్వరూప, మల్లయ్య గార్లు మరియు 25 వ వార్డుకి చెందిన పలువురు ముస్లిం మైనారిటీ సోదరులు, సోదరిమానులతో పాటు 150 మందికి పైగా కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పెద్దపల్లి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ఉన్న నియంతృత్వ పాలనకు ప్రభుత్వానికి స్వస్తి పలికి ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వాన్ని ఏర్పరిచారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. అధికారం చేపట్టిన సంవత్సరన్నర కాలంలోనే ప్రజల ఆశయాలకు అనుగుణంగా ఒక్కొక్క హామీని అమలుపరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళుతున్నారని గత పాలకులు చేసిన అప్పులను తీరుస్తూనే ప్రజల కలలను సహకారం చేసే విధంగా పాలను కొనసాగిస్తున్నారని అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేస్తూ రాష్ట్రాన్ని పురోగమన దిశగా నడిపిస్తున్నారని అలాగే గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్దపల్లి పట్టణంలో కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నామని గుర్తు చేశారు. గత ప్రభుత్వం మరియు గత పాలకులు పెద్దపల్లి పట్టణాన్ని దోచుకున్నారని అభివృద్ధిని గత పాలకులు మర్చిపోయారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం అని నిరుపేదలకు కాంగ్రెస్ సర్కార్ అండగా ఉంటుందని తెలిపారు. పెద్దపల్లి పట్టణంలో శరవేగంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని పెద్దపల్లి పట్టణం సుందరంగా మారుతుందని గతంలో నిర్వీర్యం అయిన అభివృద్ధి పనులు కాంగ్రెస్ హయంలో సుందరంగా మారుతుందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం పెద్దపల్లి పట్టణాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నూతన బస్సు డిపో, బైపాస్ రోడ్డు, 50 పడకల నుండి 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఆధునీకరణ, నూతన కోర్టు భవనం లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో చేయడం జరుగుతుందని అన్నారు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 10 లక్షల ఆరోగ్య శ్రీ. సన్న బియ్యం, రేషన్ కార్డు లతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజలకు అందిస్తున్నామన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రానికి వచ్చే అన్ని రహదారులను అభివృద్ధి పరుస్తూ సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశామని అన్నారు. పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులో అనేక రకాల అభివృద్ధి పనులు చేసుకోవడం జరుగుతుందని వాటిని ప్రజలందరూ గమనిస్తున్నారు అని అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## 18 సం.రాలు నిండిన ప్రతి ఒక్కరూ హక్కుని నమోదు చేసుకోవాలి: కలెక్టర్

**డిడి 9 వార్త జనవరి 25**

మహబూబాబాద్ జిల్లా:18 సం.రాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.16వ జాతీయ ఓటరు దినోత్సవం2026,వేడుకలను కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్,సంబంధిత అధికారులు, సీనియర్,యువ, ఓటర్లు, ఎన్నికల విభాగం సిబ్బంది, అందరితో కలిసి ఓటరు దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా నా భారతదేశం, నా ఓటు, భారత ప్రజాస్వామ్య హృదయంలో పౌరుడు.. అనేక నినాదంతో కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరితో కలిసి ఓటరు ప్రతిజ్ఞ చేశారు. అంతకుముందు ఓటు హక్కు వినియోగం నమోదు తదితర ప్రభుత్వం



సూచించిన అంశాలపై,స్వయం సహాయక బృందాలు మహిళా సభ్యులు రంగోలి కార్యక్రమం నిర్వహించారు,సాంస్కృతిక కార్యక్రమాలు చిన్న పిల్లల స్కిట్స్, తెలంగాణ సాంస్కృతిక సారధి బృంద సభ్యులచే ఓటరు చైతన్యం నమోదు పాటల కార్యక్రమం, సీనియర్ సిటిజన్ ఓటర్లకు సన్మానం, యువ ఓటర్లుగా నమోదు అయిన వారికి ఎపిక్ కార్డ్స్ పంపిణీ, భారత ఎన్నికల సంఘం రూపొందించిన ప్రతి ఒక్క వీడియో తిలకించి, ఓటరు జాబితా ఎన్నికల విభాగం కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిన, బూత్ లెవెల్ అధికారుల సన్మానం తదితర కార్యక్రమాలతో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు,కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు మధుసూదన రాజు, రాజేశ్వర్, సబిత, మరియాన్న, రాజేంద్రప్రసాద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, తహసిల్దార్లు, ఎన్నికల విభాగం డిప్యూటీ తాసిల్దారులు, తదితరులు పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్, ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో జాతీయ ఓటరు దినోత్సవ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించారు.

# మేడారం జాతరకు వెళ్లే భక్తులకు ఆర్టీసీ సేవలు

- పెద్దపల్లి నుండి 175 బస్సులు ఏర్పాటు.
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వర్తిస్తుంది.
- మేడారం జాతరకు ఆర్టీసీ బస్సులు ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ రమణారావు.

**డిడి9వార్త / పెద్దపల్లి జనవరి 26:**

మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు పెద్దపల్లి నుండి ఆర్టీసీ సేవలు అందిస్తున్నట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి నుండి మేడారం జాతరకు భక్తుల ప్రయాణ, రవాణా సౌకర్యాలు మెరుగు పరిచేందుకు 175 బస్సులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఆదివారం జాతర బస్సు సేవలను ఎమ్మెల్యే విజయ రమణారావు ఆర్టీసీ అధికారులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ జిల్లా ప్రజల చిరకాల వాంఛ పెద్దపల్లిలో బస్సు డిపో ఏర్పాటు చేయించామని చెప్పారు. డిపో పనులు శరవేగంగా సాగుతున్నాయని, అతి త్వరలోనే డిపో ప్రారంభిస్తామని పేర్కొన్నారు. మేడారం జాతరకు వెళ్లే భక్తులకు ఇబ్బందులు లేకుండా ఎక్కువ బస్సులు డిపో వద్ద అందుబాటులో ఉంచామని,



భక్తులు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్టీసీ ప్రయాణం సురక్షితమని తెలిపారు. జాతరకు వెళ్లే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వర్తిస్తుందని ప్రకటించారు. పెద్దపల్లి నుండి జాతరకు బస్సులు నడుపుతామని వెల్లడించారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు డి వై,ఆర్ ఏం,భూపతి రెడ్డి,,డి ఏం కల్పన, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# నాగేపల్లిలో పైపు లైన్ లీకేజీకి తక్షణమే మరమ్మత్తులు

**మంథని, జనవరి 25 (డిడి 9 వార్త)**

రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలోని సీ బ్లాక్‌లో పైపు లైన్ లీకేజీ ఏర్పడడంతో సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ యాదవ్ దగ్గరుండి పంచాయతీ సిబ్బందితో కలిసి మరమ్మత్తులు చేపట్టించారు. నీటి వృథాను నివారించి, గ్రామస్తులకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకున్నారని స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పేయ్యల ఓదెలు, శంకర్ రెడ్డి, ఆడప సుధాకర్, నారాయణతో పాటు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# తండ్రి జ్ఞాపకార్థం బొచ్చువారి గూడెం సర్పంచ్ జెట్టి వెంకటేశ్వరరావు , కుటుంబ సభ్యులు సహకారంతో ప్రీస్కూల్ నిర్వహణ

**అశ్వరావుపేట: జనవరి 24 (డిడి9 వార్త)**

తన తండ్రి గారైన బచ్చు వారి గూడెం మాజీ సర్పంచ్ కీర్తిశేషులు జెట్టి చిన్నబి గారి జ్ఞాపకార్థం వారి యొక్క కుటుంబ సభ్యులు ప్రస్తుత సర్పంచ్ జెట్టి వెంకటేశ్వరావు కుటుంబ సభ్యుల సహకారంతో పంచాయతీకి దూరంగా అడివిలో రేగళ్ల అనే గోట్టు కోయల కు గ్రామం జనవాసాలకు దూరంగా ఈ గ్రామం ఉంది ఈ గ్రామానికి ప్రభుత్వం నుంచి ఏ సహకారం అందుదు ఎందుకంటే వలస వచ్చిన గొట్టు కోయలు మొన్నే తాజా సర్పంచ్‌గా ఎన్నికైన జట్టి వెంకటేశ్వరావు మీకు నేనున్నాను అని వారి కుటుంబ సభ్యులను కలుపుకొని ఆ ఊరిలో చిన్న ప్రీస్కూల్ రన్ చేయాలని సంకల్పించి ఈరోజు ఆ ఊరిలో ఒక టీచర్ని పిల్లలకు కావాల్సిన పుస్తక సామాగ్రిని గ్రామస్తుల సహకారంతో వారికి అందిస్తున్నట్లు తెలిపారు వారి నాన్నగారు గత 30 సంవత్సరాలు ఆ ఊరి సర్పంచిగా ఎన్నో కార్యక్రమాలు ఆ ఊరికి కావాల్సిన గురుకుల స్కూలు, పీహెచ్సీ హాస్పిటల్, పెద్ద వాగు ప్రాజెక్టు, విశాలమైన ఆట స్థలాలు చెప్పుకోవాల్సింది ఎన్నో ఉన్నాయి ఆయన స్ఫూర్తితో ఈరోజు కుమారుడైన జట్టి వెంకటేశ్వర్రావు పేదలకు అండగా నిలబడి ఉన్నారని ఆ గ్రామస్తులు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు రామినేని రామప్రసాద్, ఉప సర్పంచ్ చిన్నస్వామి, వనపర్తి శ్రీనివాసరావు, ఎర్రం శెట్టి సత్తిబాబు, చిందిరం శేషు, మరియు రేగళ్ల గ్రామస్తులు పాల్గొన్నారు.



# మున్యాతండా లో ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా

**డిడి9 వార్త జనవరి25 ఖమ్మం బ్యూరో (కారేపల్లి) :**

కారేపల్లి మండలం రావోజీ తండా గ్రామ పంచాయతీలో రెండు రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచింది. శివారు గ్రామమైన మూన్య తండాలో నీటి సరఫరాకు అంతర్గత పైప్ లైన్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు దీంతో స్పందించిన సర్పంచ్ భూక్య లాలు పంచాయితీ ప్రజల దాహార్తిని తీర్చడానికి రంగం లోకి దిగారు. పంచాయతీ ద్వారా వాటర్ ట్యాంకును తెప్పించి గ్రామస్తులకు నీటి సరఫరాను చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సమస్యలను తెలిసిన వెంటనే పరిష్కారం చేయిస్తున్నట్లు తెలిపారు.

## చెట్టి వారి వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న...

# కాంగ్రెస్ పార్టీ నాయకులు

- నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రజా ప్రతినిధులు..

**మణుగూరు. జనవరి 25 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా,మణుగూరు పట్టణం లోని డివి గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన 18 హోటల్ అధినేత చెట్టి రాంబాబు కుమారి దంపతుల కుమార్తె చిరంజీవి జాబిలి జాషువా భరత్ గార్ల వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. దంపతులు ఇరువురు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని, పిల్లా పాపలతో సంతోషంగా గడపాలని ఈ సందర్భంగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సమితి సింగారం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్,మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు & మాజీ సర్పంచ్ దొబ్బల వెంకటప్పయ్య, పాతూరి వెంకన్న, బొజ్జా త్రిమూర్తులు, ఎండి యాకూబ్ అలీ , కట్కూరి శ్రీనివాస్, కోడి అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# మండల వ్యవసాయ కార్యాలయం రైతు వేదికలోకి మార్పు

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో బయ్యారం,జనవరి 25:**

బయ్యారం మండల కేంద్రం లోని ఎస్బిఐ బ్యాంకు ఎదురుగా ఉన్న మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సరైన మౌలిక వసతులు లేకపోవడం వల్ల ఈ పాత కార్యాలయాన్ని రికార్డులను భద్ర పరచుటకు ఉపయోగించనున్నామని, ప్రస్తుత మండల వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని రైతు వేదికలోకి మార్చడం జరిగిందని వ్యవసాయ అధికారి కే. రాజు ఒక ప్రకటనలో తెలిపారు.కొత్త ప్రాంగణంలో సిబ్బంది, రైతులకు కూర్చునే విధంగా అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని,ఇకపై వ్యవసాయ శాఖకు సంబంధించిన అన్ని సేవలు రైతు వేదిక బయ్యారంలోనే అందించబడతాయని వారు తెలిపారు. రైతులు ఈ మార్పును గమనించి వ్యవసాయ సేవల కోసం రైతు వేదిక ను సంప్రదించాలన్నారు.

ఈ మార్పు జనవరి 26,2026 నుండి అమల్లోకి వస్తుందని తెలిపారు.




## కారేపల్లి లో ఓటర్ దినోత్సవ ర్యాలీ

**డిడి9 వార్త జనవరి25 ఖమ్మం బ్యూరో(కారేపల్లి) :**

జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా కారేపల్లి లో ఆదివారం అధికారులు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు కస్తూర్బా విద్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ పోలీస్ స్టేషన్ మీదుగా బస్టాండ్ సెంటర్ చేరుకొని మానవహారం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా నూతన ఓటర్లతో తమ ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, నిజాయితీగా ఓటు వేస్తామని, ప్రజాస్వామ్యాన్ని కాపాడతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ అనంతుల రమేష్ ఎస్సై బైరు గోపి, సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ) లు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని దానిని తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ దుగ్గిరాల జయరాజు, డీడీ కృష్ణయ్య, ఆర్ఐ జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

---




## వైరా మున్సిపాలిటీలో నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది

- **సిపిఐ(ఎం), బిఆర్ఎస్ పార్టీల మధ్య పొత్తు కుదిరింది.**
- **వైరా మున్సిపాలిటీలో కలిసి పోటీ చేయనున్న సిపిఐ(ఎం), బిఆర్ఎస్ పార్టీలు**

**వైరా, జనవరి 25(డిడి9 వార్త ):**

వైరా మున్సిపాలిటీ ఎన్నికల గురించి గత కొన్ని రోజులుగా నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. త్వరలో జరగనున్న వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్, సిపిఐ(ఎం) పార్టీల పొత్తు ఖరారైంది. రానున్న మున్సిపాలిటీ ఎన్నికలలో వైరా మున్సిపాలిటీలో సిపిఐ(ఎం), బిఆర్ఎస్ పార్టీలు కలిసి పోటీ చేయాలని నిర్ణయానికి వచ్చారు. ఆదివారం జరిగిన చర్చల్లో సిపిఐ(ఎం), బిఆర్ఎస్ పార్టీల మధ్య ఈ మేరకు అవగాహన కుదిరింది. ఆదివారం స్థానిక బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో సిపిఐ(ఎం), బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, పట్టణ నాయకులు బొంతు సమత, కొంగర సుధాకర్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జునరావు, వనమా విశ్వేశ్వరరావు, మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు మద్దెల రవి ఆధ్వర్యంలో జరిగిన చర్చల్లో వైరా మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో బిఆర్ఎస్, సిపిఐ(ఎం) పార్టీలు కలిసి పోటీ చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ(ఎం), బిఆర్ఎస్ శ్రేణులు కలిసి కట్టుగా ఐక్యంగా సైనికుల్లా పనిచేసి విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సిపిఐ(ఎం), బిఆర్ఎస్ పార్టీల మధ్య పొత్తు కుదరడంతో రానున్న వైరా మున్సిపాలిటీ ఎన్నికలు పోటాపోటీగా జరగనున్నాయి. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మాదినేని దుర్గాప్రసాద్, కొత్త వెంకటేశ్వరరావు, ఏదునూరి శ్రీను, దొంతబోయిన వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

---

# వాసవి డైమండ్ వనిత క్లబ్బుల సేవలను విస్తరింపజేస్తాం

- **నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలను ఆదుకుంటాం**
- **వనమా విశ్వేశ్వరరావు**
- **నిరుపేద ఆర్యవైశ్యునికి మోటార్ రిక్షా వితరణ**

**వైరా, జనవరి 25(డిడి 9 వార్త ):**

స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు వాసవి డైమండ్ క్లబ్, వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద ఆర్య వైశ్య కుటుంబానికి చెందిన మిట్టపల్లి దామోదర్ అనే వ్యక్తికి అతని జీవనోపాధి కొరకు మోటార్ రిక్షాని అందజేశారు. అనంతరం వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు డాక్టర్ పేరుమాళ్ళ కృష్ణమూర్తి మాట్లాడుతూ వాసవి డైమండ్ వాసవి వనితా క్లబ్బుల సేవలను సమాజంలో మరింత విస్తృత పరుస్తామని వెల్లడించారు. పేద నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలను ఆదుకోవటమే క్లబ్బుల ముఖ్య ఉద్దేశమని వారన్నారు. గతంలో కూడా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని అదే స్ఫూర్తితో నూతన వాసవి క్లబ్బుల అధ్యక్షులు మరింత సేవలకు ముందుకొచ్చి ప్రతి ఒక్క నిరుపేద ఆర్య వైశ్య కుటుంబాలను అండగా నిలవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ మొదటి ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాసరావు, వాసవి డైమండ్ క్లబ్ నూతన అధ్యక్షులు నంబూరి శ్రీనివాసరావు, వాసవి వనిత క్లబ్ నూతన



అధ్యక్షురాలు మిట్టపల్లి మహాలక్ష్మి, వాసవి వనిత క్లబ్ ప్రధాన కార్యదర్శి రాయల అన్నపూర్ణ, కోశాధికారి మిట్టపల్లి సుధారాణి, సుగ్గల మాధవి, రాయల రోజా, వెచ్చ మంగతాయారు, మౌనిక, ఆర్యవైశ్య మహాసభ వైరా మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు కొణతాలపల్లి వెంకట సుజిత్, ఆర్య వైశ్య సంఘ నాయకులు నూకల ప్రసాద్ రావు, కొణతాలపల్లి వెంకట సుబ్బారావు, మిట్టపల్లి వెంకటరమణ, కొల్లా రాంబాబు, వజినేపల్లి రవి, మిట్టపల్లి జగన్మోహనరావు, రంగా, సింహాద్రి,మిట్టపల్లి నరసింహారావు ,గజ్జల కృష్ణమూర్తి,కొప్పురావూరి శబరినాథ్,గ్రంధి విశ్వేశ్వరరావు ఉడత శ్రీనివాసరావు, అవినాష్,గజ్జల భాస్కర్, బోనగిరి సతీష్ రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.

---

# ఘనంగా 16 వ జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు..

- **ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పాయం..**

**మణుగూరు. జనవరి 25 (డి డి 9వార్త)**

"నా భారత్ – నా ఓటు భారత ప్రజాస్వామ్య హృదయంలో పౌరుడు" అనే థీమ్‌తో నిర్వహించిన 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం మణుగూరు మండలం అంబేద్కర్ సెంటర్ నందు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా.. పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీగా పాల్గొని, ప్రజలను చైతన్యపరుస్తూ అంబేద్కర్ సెంటర్ వరకు చేరుకొని అక్కడ కార్యక్రమాన్ని నిర్వహించారు.ర్యాలీ ద్వారా ఓటు హక్కు ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ప్రతి పౌరుడు తన




ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్వో నరేష్, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రావు, ఎంపీఓ వెంకటేశ్వరరావు, బిటి రామారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఐతనబోయిన సతీష్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సిరియాల చైతన్య నాయుడు, అధికారులు, ప్రజాప్రతినిధులు, యువత, మహిళలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

---

# పోలీసు–ప్రైవేట్ ఆపరేటర్ కుమ్మక్కు?

- **పిర్యాదు బాధితుల నుంచి బహిరంగ వసూళ్లు**
- **పోలీస్ స్టేషన్ వద్ద అవినీతి బాగోతం!**
- **ఫిర్యాదు చెయ్యాల్సిందంటే ₹300 చెల్లించాల్సిందే?**
- **ప్రైవేట్ కంప్యూటర్ ఆపరేటర్‌కు పంపిస్తూ అక్రమ వసూళ్లు**




**వైరా, జనవరి 25 (డిడి9 వార్త):**

పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు ఇవ్వడానికి వచ్చే బాధితుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారన్న తీవ్రమైన ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. సంబంధిత పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులను "కంప్యూటర్‌లో టైప్ చేసిన పిటిషన్ మాత్రమే స్వీకరిస్తాం" అంటూ స్టేషన్ భయట ఉన్న ప్రైవేట్ కంప్యూటర్ ఆపరేటర్ వద్దకు పంపిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. చేతిరాతలో ఫిర్యాదు ఇవ్వాలని ప్రయత్నించినా, కొందరు పోలీస్ సిబ్బంది వాటిని స్వీకరించకుండా బయట కంప్యూటర్ ఆపరేటర్ వద్దకే వెళ్లాలని స్పష్టం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి అక్కడ ఒక్కో పిటిషన్‌కు రూ.300 చొప్పున వసూలు చేస్తున్నారని బాధితులు వాపోతున్నారు. రోజుకు కనీసం 20 ఫిర్యాదులు వస్తే, రోజుకు సుమారు రూ.6,000, నెలకు దాదాపు రూ.2 లక్షల వరకు అక్రమ ఆదాయం జరుగుతున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారం మొత్తం ఎస్సై కి తెలిసే జరుగుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీని వల్ల ముఖ్యంగా పేదలు, నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవల్సిన పరిస్థితి ఏర్పడుతుందని స్థానికులు వాపోతున్నారు ఫిర్యాదు ఇవ్వడం ప్రతి పౌరుడి మౌలిక హక్కు కాగా, దానికి డబ్బులు వసూలు చేయడం చట్టవిరుద్ధం అని తెలిసిన చేతిరాత పిటిషన్లను కూడా స్వీకరించాల్సిందేనని చట్టం స్పష్టంగా చెబుతున్నా, కొందరు పోలీస్ సిబ్బంది మాత్రం బయట కంప్యూటర్ ఆపరేటర్ తో కుమ్మక్కు అయి ఉండొచ్చన్న అనుమానాలు బలపడుతున్నాయి. ఈ ఘటనపై జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలనిబాధితులు ముక్త కంఠంతో కోరుతున్నారు.





# భద్రాద్రిలో వైభవంగా గోదావరి నది హారతి

- **భక్తిశ్రద్ధలతో పాల్గొన్న కలెక్టర్ జితేష్ వి పాటిల్**
- **108 ప్రమిదలతో దీపోత్సవం.. భక్తజన సంద్రమైన కరకట్ట**

**భద్రాచలం, జనవరి 25 (డిడి9 వార్త)**

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దివ్య క్షేత్ర పరిసరాలలో గోదావరి మాతకు నిర్వహించిన నదీహారతి అర్చక స్వాముల మంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

ఆదివారం గోదావరి కరకట్ట వద్ద జరిగిన నదీహారతి కార్యక్రమం సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. శ్రీ సీతా రామచంద్రస్వామి కొలువై ఉన్న పవిత్ర గోదావరి తీరంలో ప్రతి ఆదివారం భక్తుల సహకారంతో భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు రామ వజ్జల రవికుమార్ ఆధ్వర్యంలో నదీహారతి నిర్వహించటం ఆనందకరమన్నారు. దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని పునీతులవుతున్నారని తెలిపారు.

అనంతరం అర్చక స్వాములు గోదావరి హారతి విశేషాలను వివరిస్తూ గణపతి పూజ నిర్వహించారు. 'జై శ్రీరామ్' అలంకారంలో 108 ప్రమిదలతో దీపోత్సవం భక్తులను ఆకట్టుకుంది. పూజా ద్రవ్యాలతో గోదావరి నదికి అష్టోత్తర శతనామార్చన నిర్వహించారు. పురోహితులు శ్రీరామ అష్టోత్తరం పఠిస్తుండగా భక్తులు 'ఓం శ్రీ రామాయ నమః' అంటూ 108 సార్లు నామస్మరణ చేశారు.

ముందుగా శ్రీ సీతారామచంద్రస్వామి వారికి 12 సార్లు హారతి, అనంతరం గోదావరి మాతకు 21 సార్లు హారతి సమర్పించారు. లోకకల్యాణార్థం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ మహత్కార్యంలో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రామానుగ్రహంతో గోదావరి మాత ఆశీస్సులు పొందాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

చివరగా శాంతి మంత్ర పఠనం జరిపి, వేణుగోపాల్-పార్వతీ దంపతుల ఆధ్వర్యంలో పులిహోర ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో దామోదర్‌రావు, డీఈ రవీందర్, గ్రామ పంచాయతీ ఈవో శ్రీనివాసరావు, తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, పురోహితులు సురేష్ వర్మ, పవన్ కుమార్ వర్మ, అశోక్ కుమార్, కృష్ణమాచార్య, కారంబరీ కృష్ణశర్మ, రామాచార్యులు, తేజ, సామెతి శేషాచార్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, భద్రాద్రి కా మహారాజు ప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ను కలిసిన గంగారం 15 బెటాలియన్ పోలీసులు .....

**అశ్వరావుపేట: జనవరి25 (డిడి 9 వార్త)**

15వ బెటాలియన్ గంగారంకు చెందిన పలువురు పోలీసు సిబ్బంది ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును దమ్మపేట మండలం గండుగులపల్లి లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకలగా కలిశారు. ఈ సందర్భంగా తమ సుదీర్ఘ కాలపు బదిలీల సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సిబ్బంది విన్నపాన్ని సావధానంగా విన్న మంత్రి, ప్రస్తుతం బదిలీల అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని తెలిపారు. ఈ సమస్యపై సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడి, సాధ్యమైనంత త్వరగా పరిష్కారం లభించేలా చూస్తానని వారికి భరోసా ఇచ్చారు. మంత్రి స్పందన పట్ల పోలీస్ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొయ్యల అచ్యుతరావు, పైడి వెంకటేశ్వరరావు, కాసాని నాగ ప్రసాద్ పాల్గొన్నారు.

# ASF NUNHEMS US341 మిర్చి రైతు క్షేత్ర ప్రదర్శన

**మంగపేట జనవరి25డీడీ9వార్త**

ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాటాపురం గ్రామానికి చెందిన రైతు పాలకుర్తి సాయి బాబు సాగు చేస్తున్న BASF/ NUNHEMS US341 మిర్చి తోటలో ఆదివారం రైతు క్షేత్ర ప్రదర్శన ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్ అచ్చ పరమేశ్వర్, టెరిటరీ మేనేజర్ లింగంపల్లి సందీప్, ఫీల్డ్ ఆఫీసర్ రాజేష్ పాల్గొని రైతులకు మిర్చి పంటపై సాంకేతిక సూచనలు అందించారు. అలాగే డీలర్లు మన్నే లక్ష్మీనారాయణ, సట్ల సాయికృష్ణ, తడక సాయికిరణ్, ఆకుల సందీప్లతో పాటు పెద్ద రైతులు, సన్నకారు రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ సంవత్సరం US341 మిర్చికి మార్కెట్లో మంచి డిమాండ్ ఉండే అవకాశం ఉందని, రైతులు ఇతర రకాల వైపు వెళ్లకుండా ఒరిజినల్ US341 విత్తనాలను మాత్రమే లోకల్ అధీకృత డీలర్ల వద్ద కొనుగోలు చేసి సాగు చేయాలని సూచించారు. US341 మిర్చి వెరైటీ పచ్చి మరియు ఎండు కాయల సాగుకు అనుకూలంగా ఉండటం, ఏకరీతి కాయ పరిమాణం, రంగు నిలుపుకునే సామర్థ్యం, ఆకర్షణీయమైన సైజు, అధిక విత్తనా శాతం వంటి ప్రత్యేకతలతో మిర్చి కొనుగోలుదారులలో మొదటి ఎంపికగా నిలుస్తుందని వివరించారు. ఈ క్షేత్ర ప్రదర్శన ద్వారా రైతులు ప్రత్యక్షంగా పంట నాణ్యతను పరిశీలించడంతో పాటు, అధిక దిగుబడికి అవసరమైన సాగు పద్ధతులపై అవగాహన పొందారు





# దాసరి దామోదర్ రావు గారి సంతాప సభ..

- **అజాత శత్రువు,స్నేహశీలి, దాతృత్వ.. సేవా తత్పరుడు, నిగర్వి --- అని కొనియాడిన వక్తలు.**

**మణుగూరు. జనవరి 25 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా, మణుగూరు పట్టణం లోని సమితి సింగారం గ్రామ పంచాయతీ పరిధిలో గల పద్మశాలి సంక్షేమ సంఘ భవనంలో ఆదివారం నాడు ఇటీవల మృతి చెందిన పీవీ కాలనీ వాసి,పద్మశాలి ముద్దుబిడ్డ కీ.శే దాసరి దామోదర్ రావు గారి సంతాప సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి.. వారితో తమకు గల అనుబంధాలను నెమరువేసుకున్నారు.

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ..మణుగూరు పట్టణంలో సంఘం అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, సంఘం ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి, ఎంతోమందికి తన వంతు సహాయ సహకారాలను అందించారని గుర్తు చేసుకున్నారు. ఉద్యోగ విరమణ అనంతరం హైదరాబాద్ లో స్థిరపడినప్పటికీ ప్రతి సంవత్సరం మార్కండేయ మహర్షి ఆలయ వార్షికోత్సవానికి తనవంతు సహాయ సహకారాలను ఇప్పటికీ అందజేస్తూనే ఉన్నారు. ఆలయ నిర్మాణంలో కూడా దామోదర్ రావు గారి పాత్ర అనిర్వచనీయం అని వక్తలు కొనియాడారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత రాష్ట్ర కార్యదర్శి,మణుగూరు మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు డాక్టర్ దుస్సా.సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి కోట. శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు తుమ్మ.లక్ష్మీనారాయణ, కోట రాంబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్వరపు రమేష్,రుద్ర.నాగరాజు ,కార్యదర్శులు కుర్రి.నరసింహారావు, గంగిశెట్టి. శ్రీనివాస్,తాటి.సత్యన్నారాయణ,దాసరి. అనిల్ కుమార్,కొరివి. బసవయ్య,ఇనగాల.వెంకన్న,ఆమంచి.సత్యన్నారాయణ,కొరివి.రంగయ్య,జాగిరపు.కనకయ్య,పాలాది. మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రిలో కన్నులపండువగా సూర్యప్రభ వాహన సేవ

- **రథసప్తమి పురస్కరించుకుని తిరువీధి సేవలో రామయ్య**
- **పోటెత్తిన భక్తులు.. కిటకిటలాడిన ఆలయ పరిసరాలు**

**భద్రాచలం జనవరి 25 డిడి 9 వార్త**

దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధిగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఆదివారం రథసప్తమి సందర్భంగా వేడుకలను ఘనంగా జరిపారు. ప్రత్యేకం గా అలంకరించిన స్వామి వారిని పల్లకీసేవగా చిత్రకూట మండపంలో కొలువుదీర్చారు. ప్రత్యేక పూజల అనంతరం సూర్యప్రభ వాహనంపై తాతగుడి సెంటర్ వరకు తిరువీధి సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా పండితులు వేద పారాయణం చేశారు. సూర్యోదయ సమయంలోనే సూర్యప్రభ వాహనంపై తిరు వీధిసేవ నిర్వహించామని, ఆదిత్య ఉదయం స్తోత్రం, శ్రీరామస్తుతిని స్థానాచార్యులు గావించారని అర్చకులు తెలిపారు. ఆలయ ఈఓ దామోదర్రావు ఆలయ అర్చకులు.ఆలయసిబ్బంది. భక్తులు కోలాహలంగా పాల్గొన్నారు. రథ సప్తమి మరియు సెలవు రోజులు కావటంతో భద్రాద్రికి భక్తుల సంఖ్య కూడా పెరిగింది. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయం మరియు అనుబంధ ఆలయాలు భక్తులతో కిటలాడేయి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు తగు జాగ్రత్త తీసుకున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ప్రసాదం కౌంటర్ ద్వారా అందరికీ ప్రసాదం అందేలా చూశారు.





# ఘనంగా "తెల్లం" పుట్టినరోజు వేడుకలు...

**జనవరి 25 డిడి 9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండల కేంద్రంలో ఆదివారం స్థానిక ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పుట్టినరోజు వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పరస్పరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ చిదెం మోహన్ రావు, బ్లాక్ అధ్యక్షులు చిడం సాంబశివరావు, వెంకటాపురం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టెం సాయి, వెంకటాపురం మేజర్ పంచాయతీ సర్పంచ్ తాటి సరస్వతి, ఉప సర్పంచ్ షరీఫుద్దీన్, ములుగు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మన్యం సునీల్ బాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధనపనేని నాగరాజు, ఉప్పల హరి ప్రసాద్, భారీ సంఖ్యలో కార్యకర్తలు మండల స్థాయి నాయకులు, గ్రామ ప్రజలు అభిమానులు పాల్గొన్నారు.

# నకిలీ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ల పట్ల జాగ్రత్త

- **డబ్బులు డిమాండ్ చేస్తే నమ్మవద్దు**
- **జిల్లా ఆహార భద్రతాధికారి శరత్ హెచ్చరిక**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో, జనవరి 25 డిడి9 వార్త**

జిల్లాలోని ఆహార వ్యాపారులు నకిలీ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ల ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఆహార భద్రతాధికారి శరత్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. జిల్లా పరిధిలోని చిన్న, పెద్ద ఆహార వ్యాపార సంస్థల యజమానులకు కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి, తాము ఆహార భద్రత శాఖ అధికారులమని పరిచయం చేసుకుంటూ అక్రమంగా డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు.

**విక్రమ్ నాయుడు పేరుతో మోసాలు..**

ముఖ్యంగా 'విక్రమ్ నాయుడు' అనే వ్యక్తి 8886397761 నంబర్ నుండి ఫోన్ చేస్తూ, తాను ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌నని నమ్మబలుకుతూ వ్యాపారులను భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు అందాయని శరత్ పేర్కొన్నారు. సదరు వ్యక్తికి ఆహార భద్రత శాఖతో ఎటువంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు.

**అధికారికంగానే ఫీజుల చెల్లింపు:**

"ఆహార భద్రత శాఖకు సంబంధించిన లైసెన్సులు, రిజిస్ట్రేషన్లు లేదా ఇతర ఫీజుల చెల్లింపులు కేవలం అధికారిక పోర్టల్ మరియు ప్రభుత్వ నిబంధనల ప్రకారమే జరుగుతాయి. అధికారులు ఎవరూ వ్యక్తిగతంగా ఫోన్ చేసి నగదు గానీ, యూపీఐ (PhonePe/GPay) ద్వారా గానీ డబ్బులు అడగరని" ఆయన వివరించారు. వ్యాపారులు ఇటువంటి మోసగాళ్ల మాటలు నమ్మి డబ్బులు చెల్లించి మోసపోవద్దని కోరారు. ఎవరైనా అధికారుల పేరుతో డబ్బులు అడిగితే వెంటనే పాల్వంచలోని ఐడీఓసీ (IDOC) కార్యాలయంలోని రూమ్ నెంబర్ F3 లో ఉన్న జిల్లా ఆహార భద్రత శాఖ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని సూచించారు

# మేడారం మహాజాతరకు పటిష్టమైన వైద్య ఏర్పాట్లు

- **లక్షలాది భక్తులకు**
- **మెరుగైన వైద్య సేవలు**
- **50 మంది ప్రత్యేక వైద్యుల బృందం ఏర్పాటు**
- **భక్తులకు పరీక్షలు తక్షణమే రిపోర్టులు**
- **సీరియస్ కేసులకు వెంటనే ఆసుపత్రికి తరలింపు**



**ఏటూరునాగారం క్రైం, జనవరి 25 (డిడి9 వార్త )**

మేడారం మహాజాతరకు వచ్చే లక్షలాది మంది భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసింది. ఈ మేరకు మేడారంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక ఆసుపత్రిని డీఎంఅండ్ఎస్ఓ గోపాల్‌రావు శనివారం సందర్శించారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...**

ఈసారి జాతరకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశమున్నందున, వైద్య సేవలను మరింత బలోపేతం చేసినట్లు తెలిపారు. జాతర ప్రాంగణంలో 50 మంది ప్రత్యేక వైద్యుల బృందాన్ని ఏర్పాటు చేస్తున్నామని, అదనంగా 150 మంది మెడికల్ ఆఫీసర్లు, పారా మెడికల్ సిబ్బందితో భక్తులకు పరీక్షలు నిర్వహించి తక్షణమే రిపోర్టులు అందిస్తామని చెప్పారు. అలాగే వివిధ కేటగిరీలకు చెందిన 500 మంది వైద్య సిబ్బందితో సేవలు అందించనున్నట్లు వెల్లడించారు. జాతర ప్రాంగణాన్ని 30 క్లస్టర్లుగా విభజించి హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో గాయపడిన లేదా సీరియస్ కేసులను వెంటనే ఆసుపత్రులకు తరలించేందుకు 38 అంబులెన్సులను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని పీహెచ్‌సీల వైద్యులు, ప్రత్యేక డాక్టర్లు, హెల్త్ అసిస్టెంట్లు, మలేరియా సిబ్బంది పాల్గొన్నారు. ఈసారి భక్తులకు అవసరమైన మందులన్నీ సమృద్ధిగా అందుబాటులో ఉంచుతామని, వైద్య సేవలు గతంతో పోలిస్తే మరింత మెరుగ్గా ఉంటాయని డీఎంఅండ్ఎస్ఓ గోపాల్‌రావు భరోసా ఇచ్చారు.

# ఆదివారం నాడు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం..

- **లక్షల రూపాయల విలువైన బ్రిడ్జి ల నిర్మాణ పనులకుశంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే పాయం.**



**మణుగూరు. జనవరి 25 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని చాపల మార్కెట్ సమీపంలో రూ.50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించబోయే బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

అలాగే మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని చాకలి ఐలమ్మ నగర్ లో 60 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న బ్రిడ్జి నిర్మాణ పనులకు కూడా ఆదివారం నాడు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ఈ బ్రిడ్జిల నిర్మాణం తో స్థానిక ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని,వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలు శాశ్వతంగా తొలగిపోయి మణుగూరు ప్రాంత అభివృద్ధి కి ఇవి కీలకంగా నిలుస్తాయని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేస్తూ, మౌళిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం అంకిత భావంతో పనిచేస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మణుగూరు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, ఏ ఈ సత్యా, డి ఈ శ్రీనివాస్, వర్క్ ఇన్స్పెక్టర్ అనిల్, శానిటరీ రత్నాకర్,నరేందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షుడు శివ సైదులు, మైనారిటీ అధ్యక్షులు ఎమ్ డి రహీమ్ పాషా, సమితి సింగారం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలమూరి రాజు, చింతల.కృష్ణ, పాతూరి వెంకన్న,కుర్రమ్. రవి తదితరులు పాల్గొన్నారు.

# జంపన్నవాగులో పుణ్యస్నానాలపై భక్తులు అప్రమత్తంగా ఉండాలి

- **జంపన్నవాగులో పుణ్యస్నానాలపై భక్తులు అప్రమత్తంగా ఉండాలి**
- **మేడారం జాతర సందర్భంగా మంత్రి సీతక్క, కలెక్టర్, ఎస్పీ హెచ్చరికలు**

**ఏటూరునాగారం క్రైం, జనవరి 25,(డిడి9 వార్త)**

మేడారం సమ్మక్క-సారలమ్మ దేవతల దర్శనానికి వచ్చే లక్షలాది మంది భక్తులు జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేయునప్పుడు అత్యంత జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచించారు. పుణ్యస్నానాలు పూర్వకాలం నుంచి వస్తున్న సంప్రదాయమైనప్పటికీ, భక్తుల భద్రతే ప్రధానమని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... జంపన్నవాగులో అనేక ప్రాంతాల్లో గుంతలు ఉండటంతో పాటు నీటి లోతు అకస్మాత్తుగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. అందువల్ల నీటి ప్రవాహం లేని, లోతులేని ప్రదేశాలను గుర్తించి మాత్రమే భక్తులు పుణ్యస్నానాలకు దిగాలని సూచించారు. మద్యం సేవించిన స్థితిలో లేదా శారీరక అలసటతో వాగులోకి దిగడం తీవ్ర ప్రమాదకరమని తెలిపారు. ఇటువంటి నిర్లక్ష్య చర్యలే అనుకోని ప్రమాదాలకు దారితీస్తాయని, అందుకే భక్తులు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. జంపన్నవాగు వెంబడి ఆర్‌డిఎఫ్, రిస్క్ టీమ్‌లు, ఇతర రక్షణ బృందాలు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నాయని అధికారులు తెలిపారు. సాధారణ రోజులలో రక్షణ చర్యలు సులభంగా చేపట్టగలిగినా, నిండుజాతర సమయంలో వాగు అంతా భక్తులతో నిండిపోవడం వల్ల సహాయక చర్యలు కష్టతరంగా మారుతాయని పేర్కొన్నారు. ఈసారి జాతరకు భక్తుల సంఖ్య గతంతో పోలిస్తే పెరిగే అవకాశముందని, అదే సమయంలో నీటి ప్రవాహం కూడా పెరగవచ్చని అధికారులు అంచనా వేశారు. అందువల్ల భక్తులంతా స్వీయ భద్రతను దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తలు పాటిస్తూ పుణ్యస్నానాలు చేయాలని సూచించారు.





# చింతలగట్టులో సమ్మక్క–సారలమ్మ జాతర వైభవం

- **వన దేవతలను దర్శించుకున్న ఎస్సీ–ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ నేతలు**



**ఏటూరునాగారం క్రైం,జనవరి 25, (డిడి9 వార్త )**

మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరలో భాగంగా మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం చింతలగట్టు వట్టి వాగులో నిర్వహిస్తున్న సమ్మక్క-సారలమ్మ జాతర అత్యంత వైభవంగా కొనసాగుతోంది. ఈ జాతర విశేషాన్ని తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఎస్సీ-ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మడే బిక్షపతి తమ బృందంతో కలిసి జాతరను సందర్శించారు. ఈ సందర్భంగా వన దేవతలైన సమ్మక్క-సారలమ్మలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవతలకు మొక్కులు సమర్పించి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. జాతర ప్రాంగణంలో జరిగిన కార్యక్రమాల్లో టీచర్స్ అసోసియేషన్ సభ్యులు కూడా పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా మడే బిక్షపతి మాట్లాడుతూ...**

సమ్మక్క-సారలమ్మలు ఆదివాసీల ఆరాధ్య దైవాలేనని, కాకతీయుల రాజ్య కాంక్షకు వ్యతిరేకంగా ఆదివాసీల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేందుకు వీరోచితంగా పోరాటం చేసిన వీర వన దేవతలుగా చరిత్రలో నిలిచారన్నారు. పోరాటంలో గాయపడి వనంలో ప్రవేశించి కుంకుమ భరణి రూపంలో ఆదివాసీలకు ఆరాధ్య దైవాలుగా మారారని తెలిపారు.

వందల సంవత్సరాలుగా సమ్మక్క-సారలమ్మల మహత్యం నిలిచిపోయిందని, నేటికీ తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర వంటి పలు రాష్ట్రాల నుంచి భక్తులు తరలివచ్చి జాతరను ఘనంగా జరుపుకోవడం విశేషమన్నారు. ఈ వీర గాథను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కోర్టు రిటైర్డ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పిన్న కుమారస్వామి, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి అడిగే నాగేశ్వరరావు, దొర జాతర చైర్మన్ లక్ష్మయ్య పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యాసరచన- వక్తృత్వ పోటీలు

**చర్ల, జనవరి 25 (డిడి 9వార్త)**

చర్ల మండల కేంద్రంలోని పల్లె ప్రకృతి వనంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం లైన్స్ క్లబ్ ఆఫ్ చర్ల హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో 8,9,10 తరగతి చదివే విద్యార్థినీ, విద్యార్థులకు సేవలుసామాజిక స్పృహ అనే అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జవ్వాది నరేంద్ర బాబు మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతి ఒక్కరు సామాజిక స్పృహ, సేవా దృక్పథం కలిగి ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన వక్తృత్వ పోటీలో మన్విత(మొదటి) అక్షిత (రెండవ) కావ్య శ్రీ (మూడవ )లు బహుమతులు గెలుచుకొని విజేతలుగా నిలిచారు. వ్యాసరచన పోటీల్లో కైరున్నీషా( మొదటి), గీత జయంతి శ్రీ(రెండవ), లిఖిత(మూడవ),వేదశ్రీ (మూడవ)లు విజేతలుగా నిలిచారు. ఈ పోటీలకు జవ్వాది నరేంద్ర బాబు, మైనేని పద్మజ, మామిడి శాలిని లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ పోటీల్లో విజేతలకు నమస్తే తెలంగాణ సీనియర్ పాత్రికేయులు చెన్నుమల్ల లక్ష్మీనారాయణ(చిన్న) విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని లైన్స్ క్లబ్ ఆఫ్ చర్ల హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షుడు గుబ్బల నాగ కిరణ్, కార్యదర్శి ఆవుల శివ ప్రసాద్, సంస్థ సభ్యులు చెరుకూరి శ్రీకర్, నడింపల్లి సుధాకర్, సాంబశివరావు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులు, స్థానికులు పాల్గొన్నారు.









# మినీ మేడారం (తోగ్గుడెం) జాతర కు ముమ్మర ఏర్పాట్లు..

**మణుగూరు. జనవరి 25 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని తోగ్గుడెం గ్రామపంచాయతీ పరిధిలో గల శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లుల మహా జాతర (మినీ మేడారం)కు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఆలయ సమీపంలో భక్తుల సౌకర్యార్థం స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సామూహిక మరుగుదొడ్ల సముదాయాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సర్పంచ్ మడకం. కృష్ణ ప్రారంభించారు.జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నిరకాల ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నరేష్, ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఏపిఓ మేడం, టిఏ దశరథ్ మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గణంగాపోచమ్మ బోనాలు నిర్వహించిన గ్రామ సర్పంచ్ మేడారం వీర్ పాల్

**పెద్దపల్లి జిల్లా, డి డి 09 వార్త జనవరి 25**

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం గ్రామంలో సమ్మక్క సారలమ్మ జాతర పురస్కరించుకొని ముందస్తుగా గ్రామంలో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ మేడారం వీర్ పాల్ మాట్లాడుతూ ప్రతి ఏటా ప్రత్యేక సాంప్రదాయంగా కొలిచే అటువంటి శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు ముందుగా గ్రామం నుండి పోచమ్మ బోనాలు ఎత్తుకొని గ్రామ పోచమ్మకు బోనాలు సమర్పించుకొని గ్రామంలోని కుటుంబ సభ్యులు అందరిని కూడా ఆ పోచమ్మ తల్లి, సమ్మక్క సారలమ్మ తల్లి చల్లగా చూడాలని ఆ పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేడారం వీర్ పాల్అనూష దంపతులు, ఉప సర్పంచ్ అరిగే రవి దంపతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






# ప్రజాస్వామ్య పరిరక్షణనే ఓటు హక్కుమర్రి శంకర్ స్వామి

- **ఓటు వేసి మంచి పాలకున్ని ఎన్నుకోవటమే పౌరుని లక్ష్యం-**
- **బీ ఎల్ ఓ సూపర్వైజర్ శంకర్**

**పెద్దపల్లి జిల్లా, డి డి9 వార్త జనవరి 25**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామంలో బీ ఎల్ ఓ సూపర్వైజర్ మర్రి శంకర్ స్వామి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మర్రి శంకర్ స్వామి మాట్లాడుతూ ప్రజా స్వామ్యంలో భారత రాజ్యాంగం ప్రజలకిచ్చిన బలమైన ఆయుధం ఓటు హక్కు అని, ఓటు హక్కు ప్రాధాన్యత గురించి అయన ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ,ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించుకొని, ఓటు వేసి మంచి నాయకున్ని ఎన్నుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడమే ప్రతి ఒక్కరి లక్ష్యమని శంకర్ స్వామి తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఎల్ ఓ సూపర్వైజర్ మర్రి శంకర్ స్వామి, బి ఎల్ ఒ లు కోమల. హేమలత. కవిత. వనజ. పద్మావతి. లక్ష్మి కేతా ఫీల్డ్ ఆఫీసర్ రాజయ్య.



# “టీడీపీ ఎమ్మెల్యే సీట్లను కేసీఆర్‌కు అమ్మిన చరిత్ర నీదే” – కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు

**జనగామ జనవరి 25(డిడి 9 వార్త)**

స్టేషన ఘనపూర్ లో నిర్వహించిన సమావేశం

గతంలో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ఎమ్మెల్యే సీట్లను అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అమ్మిన చరిత్ర నీదేనని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తాజాగా జరిగిన ఒక సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాజకీయ లాభాల కోసమే అప్పట్లో ఎర్రబెల్లి దయాకర్‌రావు టీడీపీ ఎమ్మెల్యే సీట్లను అమ్మారని ఆయన ఆరోపించారు. అలాగే, మానవరాలి వయస్సులో ఉన్న యశస్విని రెడ్డి చేతిలో ఘోర పరాజయం పొందరు అని విమర్శించారు. తాను నియోజకవర్గ అభివృద్ధి కోసమే బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు కడియం శ్రీహరి స్పష్టం చేశారు. రాబోయే మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసే అభ్యర్థులను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ గ్రంథాలయ కమిటీ చైర్మన్ మరోజోడు రాంబాబు సహా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.